www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 2 సంచిక -310 శనివారం 25 జనవరి 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-
Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## సిఐడికి కిడ్నీ రాకెట్ కేసు

మంత్రి దామోదర రాజనర్సింహఆదేశం

కేసు పూర్వాపరాలను సమీక్షించిన మంత్రి

తమిళనాడు, కేరళ, కర్ణాటకప్రభుత్వాలకు సమాచారం ఇవ్వాలని అధికారులకు సూచన




హైదరాబాద్: జనవరి24ప్రజావినికిడి
అలకనంద హా స్పిటల్‌లో జరిగిన కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ కోసం కేసును సీఐడీ కి అప్పగించాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించా రు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను వెం టనే విడుదల చే యాలని ఆరోగ్య శాఖ కార్యద ర్శి క్రిస్టినా జడ్ చొంగ్తుకు మంత్రి సూచించా రు. ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను సహించేది లేదని హెచ్చరించారు. ఈ వ్యవహారాన్ని చాలా సీరియస్‌గా పరిగణిస్తున్నామని తెలిపారు.కేసుతో సంబంధం ఉన్నవాళ్లందరిని కఠినంగా శిక్షించాలని, ఇందుకు అవసరమైన అన్ని ఆధారాలను సేకరించాలన్నారు. నగరంలోని అలకనంద హాస్పిటల్‌లో జరిగిన కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ వ్యవహారంపై మంత్రి దామోదర రాజనర్సింహ శుక్రవారం తన నివాసంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. నిపుణుల కమిటీ ఇచ్చిన ప్రిలిమినరీ రిపోర్ట్‌ను మంత్రి పరిశీలించారు. అలకనంద హాస్పిటల్‌లో ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీలకు ఎటువంటి అనుమతి లేదని, నిబంధనలకు విరుద్ధంగా సర్జరీలు జరిగాయని అధికారులు మంత్రికి వివరించారు. **మిగతాది 2లో...**

# 20 లక్షల ఇండ్లు ఇవ్వండి

## కేంద్రమంత్రి ఖట్టర్‌తో సమీక్షలో సిఎం రేవంత్ విజ్ఞప్తి

తెలంగాణ ఇళ్ల నిర్మాణానికి సమగ్రమైన డాటా, పూర్తి ప్రణాళిక

మెట్రో ఫేజ్-2 కింద ఆరు కారిడార్లను గుర్తించాం

మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు చేయూతనివ్వండి







హైదరాబాద్, జనవరి24ప్రజావినికిడి
ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) 2.0 కింద తెలంగాణకు 20 లక్షల ఇండ్లు మంజూరు చేయాలని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దేశ పట్టణ జనాభాలో ఎనిమిది శాతం ప్రజలు తెలంగాణలో ఉన్నారని సీఎం తెలిపారు. పీఏఎంవై (యూ)తోపాటు పట్టణాభివృద్ధి, విద్యుత్ శాఖల పనితీరుపై కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. బేగంపేటలోని హోటల్ ఐటీసీ కాకతీయలో కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ తో అర్బన్ అండ్ పవన్ సెక్టర్‌పై జరిగిన సమీక్షా సమావేశానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రపర్యటనలో ఉన్న కేంద్రమంత్రి ఖట్టర్ ఉదయం కరీంనగర్‌లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం హైదరాబాద్ చేరుకుని సిఎంతో సమీక్షించారు. **మిగతాది 2లో...**

## బనకచర్ల విషయంలో హరీశ్ రావు చేసిన ఆరోపణలు సరికాదు




ఏపీ చేపట్టిన బనకచర్ల ప్రాజెక్టుపై స్పందించిన ఉత్తమ్ కుమార్ రెడ్డి

బీఆర్ఎస్ హయాంలో నదీజలాల విషయంలో నష్టం జరిగిందన్న ఉత్తమ్

బీఆర్ఎస్ హయాంలో జరిగిన నష్టాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్నామని వెల్లడి

బనకచర్లపై అభ్యంతరాలు తెలుపుతూ నిర్మలా సీతారామన్‌కు లేఖ రాసినట్లు వెల్లడి

### కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల

# ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

మళ్లీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే..కెసిఆర్ సిఎం

సిరిసిల్లలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కెటిఆర్



రాజన్న సిరిసిల్ల, జనవరి24ప్రజావినికిడి
:కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని మళ్లీ ఎన్నికలు రాగానే ప్రజలు తగిన నిర్ణయం తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని, **మిగతాది 2లో...**

## రాజకీయాలకు విజయసాయిరెడ్డి గుడ్ బై

రాజ్యసభకు కూడా రాజీనామా చేస్తున్నట్లు వెల్లడి

తనను ఆదరించిన జగన్‌కు కృతజ్ఞతలు వెల్లడి



# డిజైన్ల లోపమే మేడిగడ్డకు శాపం

## టిడిఎస్ పథకం రద్దు కోరుతూ పిటిషన్

తిరస్కరించిన సుప్రీంకోర్టు




ఘోష్ కమిషన్ ఎదుటఎల్ అండ్ టి హైడల్ ప్రాజెక్టు ఉపాధ్యక్షుడు వెల్లడి

నీటిపారుదలశాఖ రివైజ్డ్ డిజైన్లు ఇవ్వలేదు

నాలుగేళ్లలో తీవ్రత పెరిగి బ్యారేజీ కుంగింది :

ఎల్ అండ్ టి ప్రాజెక్టు డైరెక్టర్ వాంగ్మూలం

హైదరాబాద్
జనవరి24ప్రజావినికిడి
మేడిగడ్డ బ్యారేజ్‌ను నిర్మించిన ఎల్ అండ్ సంస్థ ప్రతినిధులు ముగ్గురు శుక్రవారం జస్టిస్ పీసీ ఘోష్ కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరయ్యారు. ఈ సందర్భంగా మేడిగడ్డ బ్యారేజిలో ఏడో బ్లాక్ కుంగడానికి దారితీసిన పరిస్థితులపై ఎల్ అండ్ టి ప్రతినిధులపై కమిషన్ ప్రశ్నలు సంధించింది.
**మిగతాది 2లో...**



## ఏపీకి 17వ స్థానం ,తెలంగాణకు 8వ స్థానం

### 2022-23 ఆర్థిక ఆరోగ్య డేటా విడుదల చేసిన నీతి ఆయోగ్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వారధిలా వ్యవహరించే నీతి ఆయోగ్ 2022-23 ఏడాదికి గాను ఆర్థిక ఆరోగ్య డేటా విడుదల చేసింది. 2022-23లో ఏపీ 17వ స్థానంలో నిలిచినట్టు నీతి ఆయోగ్ పేర్కొంది. ఆ ఏడాది ఏపీ ఆర్థిక ఆరోగ్య స్థితి అత్యంత దయనీయంగా ఉందని తెలిపింది. అదే సమయంలో తెలంగాణ 8వ స్థానంలో నిలిచిందని వెల్లడించింది. 2022-23లో పంజాబ్ మినహా మిగతా రాష్ట్రాల ఆర్థిక ఆరోగ్య స్థితి బాగుందని వివరించింది. రాష్ట్రాల రెవెన్యూ సమీకరణ, వ్యయం, అప్పులు, చెల్లింపుల సామర్థ్యం తదితర అంశాల ప్రాతిపదికగా నీతి ఆయోగ్ ఈ నివేదిక రూపొందించింది. 16వ ఆర్థిక సంఘం చైర్మన్ ఈ నివేదికను విడుదల చేశారు.

NITI Aayog

### జన్మతః పౌరసత్వ రద్దుపై

# ట్రంప్‌కు కోర్టు షాక్!

**ప్రమాణ స్వీకారం చేస్తూనే జన్మతః పౌరసత్వాన్ని రద్దు చేస్తూ ట్రంప్ ఆదేశాలు**

**వీటిని సవాలు చేస్తూ కోర్టులను ఆశ్రయించిన 22 రాష్ట్రాలు**

**ట్రంప్ ఆదేశాలను తాత్కాలికంగా పక్కనపెట్టిన సియాటిల్ కోర్టు**

జన్మతః పౌరసత్వాన్ని రద్దు చేస్తూ ప్రపంచాన్ని నిర్ఘాంతపరిచిన అమెరికా నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు సియాటిల్ ఫెడరల్ కోర్టు షాకిచ్చింది. ట్రంప్ ఆదేశాలు రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ వాటిని తాత్కాలికంగా నిలిపివేసింది



# సిఐడికి కిడ్నీ రాకెట్ కేసు

(మొదటి పేజి తరువాయి)

మన రాష్ట్రంతో పాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన వ్యక్తులకు ఈ అక్రమ వ్యవహారంతో సంబంధం ఉందన్నారు.అమాయకులు, అత్యంత నిరుపేదల ఆర్థిక దుస్థితిని ఆసరాగా తీసుకుని, వారిని మభ్యపెట్టి కిడ్నీల డొనేషన్‌కు ఒప్పిస్తున్నారని పేర్కొన్నారు. అలకనంద హాస్పిటల్‌లో తమిళనాడుకు చెందిన ఇద్దరు మహిళల నుంచి కిడ్నీలు తీసుకుని, కర్ణాటకకు చెందిన వారికి అమర్చారని అధికారులు తెలిపారు. అలకనంద హాస్పిటల్‌ను సీజ్ చేశామని, హాస్పిటల్ ఓనర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారని మంత్రికి వివరించారు. ఈ కేసులో లోతైన విచారణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ వ్యవహారం గురించిన సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. గతంలో ఇలాంటి కేసు కేరళలో నమోదైన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. గతంలో జరిగిన వ్యవహారాలకు, ప్రస్తుత కేసుకు ఏమైనా సంబంధం ఉందా అన్నది ఆరా తీయాలని దిశానిర్ధేశం చేశారు. ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ అక్రమాలలో ప్రైవేటు అంబులెన్స్ డ్రైవర్ల పాత్ర ఉన్నట్టు గతంలో వచ్చిన ఆరోపణలను గుర్తు చేసిన మంత్రి, ఆ దిశగా కూడా విచారణ జరపాలని ఆదేశించారు.ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్‌లో జరుగుతున్న శస్త్ర చికిత్సలపై నిఘా ఉంచాలని చెప్పారు. గర్భిణుల వివరాలను నమోదు చేస్తున్నట్టుగానే, ఇతర్ సర్జరీలకు సంబంధించిన వివరాలను నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. హాస్పిటళ్లకు అనుమతులు ఇచ్చేటప్పుడు, రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేసేటప్పుడు అన్ని వివరాలను పూర్తి స్థాయిలో పరిశీలించాలని సూచించారు. అనుమతుల జారీలో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో జరుగుతున్న ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్లపై ఆడిట్ నిర్వహించాలని గతంలోనే మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

# తెలంగాణకు 20 లక్షల ఇండ్లు మంజూరు చేయండి

**(మొదటి పేజి తరువాయి)**పీఎంఏవై 2.0లో చేరిన తొలి రాష్ట్రమైన తెలంగాణ ఇళ్ల నిర్మాణానికి సమగ్రమైన డాటా, పూర్తి ప్రణాళికతో సన్నద్ధంగా ఉన్నందున రాష్ట్రానికి 20 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. దేశంలోని మహా నగరాలైన ఢిల్లీ, చెన్నై, బెంగళూరుతో పోల్చితే హైదరాబాద్‌లో మెట్రో కనెక్టవిటీ తక్కువగా ఉందని, ఈ నేపథ్యంలో మెట్రో ఫేజ్-2 కింద ఆరు కారిడార్లను గుర్తించామని మనోహర్‌లాల్‌కు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కారిడార్ -4: నాగోల్-శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం (36.8 కి.మీ.), కారిడార్-5: రాయదుర్గం-కోకాపేట నియోపొలిస్ (11.6 కి.మీ.), కారిడార్-6: ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), కారిడార్-7: మియాపూర్-పటాన్‌చెరు (13.4 కి.మీ.), కారిడార్-8: ఎల్ బీ నగర్-హయత్ నగర్ (7.1 కి.మీ), కారిడార్- 9: రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం-ఫోర్త్ సిటీ (స్కిల్ యూనివర్సిటీ) (40 కి.మీ.) ఉన్నాయని వివరించారు. మొదటి అయిదు కారిడార్ల (76.4 కిమీ) కోసం డీపీఆర్లు పూర్తయ్యాయని కేంద్ర మంత్రి



ఖట్టర్ దృష్టికి సీఎం రేవంత్ రెడ్డి తెచ్చారు. ఈ కారిడార్ల నిర్మాణానికి రూ.24,269 కోట్లు వ్యయమవుతుందన్నారు. డీపీఆర్లు ఆమోదించడం తోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యం (జేవీ) కింద చేపట్టి నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు చేయూతనివ్వాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మూసీలో మురుగు చేరకుండా నదికి ఇరువైపులా 55 కి.మీ. (మొత్తంగా 110 కి.మీ.) కాలువలు, బాక్స్ డ్రెయిన్లు, ఎస్టీపీల నిర్మాణానికి రూ.10 వేల కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంతోపాటు సమీపంలోని 27 పట్టణ పాలక సంస్థల పరిధిలో మురుగు నీటి నెట్‌వర్క్ నిర్మాణానికి రూ.17,212 కోట్లతో సమగ్ర మురుగునీటి మేజర్ ప్లాన్ (సీఎస్ఎంపీ) తయారు చేశామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అమృత్ 2.0 లేదా ప్రత్యేక ప్రాజెక్టుగా సీఎస్ఎంపీని గుర్తించి నిధులు సమకూర్చాలని కేంద్ర మంత్రి ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో రెండో పెద్ద నగరమైన వరంగల్ సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మాస్టర్ ఎ÷-లాన్‌ను నోటిపై చేసిందని సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు. వరంగల్‌లో రూ.41,70 కోట్లతో సమగ్ర భూగర్భ నీటి పారుదల (యూజీడీ) పథకాన్ని చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు.

# డిజైన్ల లోపమే మేడిగడ్డకు శాపం

(మొదటి పేజి తరువాయి)

ఈ సందర్భంగా సెకనుకు 6 మీటర్ల వేగం(షూటింగ్ వెలాసిటీ)తో బ్యారేజ్ గేట్ల నుంచి వరద బయటకి దూకి దిగువన నేలను తాకుతుందనే అంచనాలతో సీడీవో విభాగం డిజైన్లను రూపొందించగా, వాస్తవ వేగం సెకనుకు ఏకంగా 16 మీటర్లు ఉందని ఐఐటీ రూర్కీ నిర్వహించిన అధ్యయనంలో తేలిందని ఎల్ అండ్ టీ హైడల్ ప్రాజెక్టు విభాగం ఉపాధ్యక్షుడు ఎస్.సురేష్‌కుమార్ కాళేశ్వరం కమిషన్ ముందు స్పష్టం చేశారు. బ్యారేజ్ డిజైన్లపై సమీక్ష నిర్వహించి లోపాలున్నట్లుగా ఐఐటీ రూర్కీ తేల్చిందని ఆయన తెలిపారు.మేడిగడ్డ బ్యారేజ్‌ను తొలిసారిగా 2019లో నీటితో నింపగా, అదే ఏడాది బ్యారేజ్‌కు భారీ నష్టం జరిగిందని ఎల్ అండ్ టీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంవీ రామకృష్ణా రాజు వెల్లడించారు.

వరదలు తగ్గినాక గేట్లను దించి పరిశీలించగా బ్యారేజ్ దిగువన సీసీ బ్లాకులు కొట్టుకుపోయి అప్రాన్ పూర్తిగా ధ్వంసమైనట్లు గుర్తించి నీటిపారుదల శాఖకు తాము నివేదిక ఇచ్చామన్నారు. బ్యారేజ్‌లో ఉన్న లోపాలు సరిదిద్దేందుకు రివైజ్డ్ డిజైన్లు, డ్రాయింగ్స్‌ను నీటిపారుదల శాఖ తమకు అందించలేపోయిందని వెల్లడించారు. దాంతో సమస్య తీవ్రత పెరిగి 2023 అక్టోబర్ 21న 7వ బ్యారేజ్ కుంగిపోయిందని ఆయన తెలిపారు. నిర్మాణం పూర్తి అయిన తర్వాత బ్యారేజ్‌ను వరుసగా ఐదేండ్ల పాటు పూర్తిస్థాయిలో నీటితో పూర్తిగా నింపి ఉంచడం వల్ల నిబంధనల ప్రకారం వర్షాకాలానికి ముందు, ఆతర్వాత తనిఖీలు నిర్వహించేందుకు అవకాశం కూడా లేకుండాపోయిందని వివరించారు. మేడిగడ్డతో పాటు ఇతర బ్యారేజ్ లకు 2019లో ఒకే తరహా సమస్యలు ఉత్పన్నమైనప్పుడు నీటిపారుదల శాఖలోని సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్(సీడీఓ) డిజైన్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ ఇంజనీరింగ్ రిసెర్చ్ ల్యాబోరేటరీస్(టీఎస్ఈఆర్ఎల్)తో మళ్లీ మోడల్ స్టడీస్ నిర్వహించాలని క్షేత్ర స్థాయిలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తనపై అధికారులకు లేఖ రాశారు.

మేడిగడ్డతో పాటు ఇతర బ్యారేజ్‌లకు జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు 2020 జూన్‌లో సెంట్రల్ వాటర్ పవర్ రిసెర్చ్ స్టేషన్(సీడబ్ల్యూపీఆర్ఎస్) నిపుణులు, సీడీఓ ఇంజనీర్లు క్షేత్ర స్థాయిలో సందర్శించి పరీక్షించారు. బ్యారేజ్ నుంచి విడుదలయ్యే వరద ప్రవాహ వేగాన్ని(షూటింగ్ వెలాసిటీ) తగ్గించే వేర్వేరు ప్రత్యామ్నాయాలతో టీఎస్ఈఆర్ఎల్‌తో కలిసి సీడీఓ బృందం మోడల్ స్టడీస్ నిర్వహించింది. బ్యారేజ్ కు రక్షణ కల్పించేందుకు గాను ఎనర్జీ డిస్సిపేషన్ పనులకు సంబంధించిన డిజైన్లను రూపొందించాలని 2020 ఫిబ్రవరిలో నీటిపారుదల శాఖ ఈఎన్‌సీ ఆ శాఖ సీడీఓను ఆదేశించారు. టీఎస్ఈఆర్ఎల్ నిర్వహించిన 2డీ మోడల్ స్టడీస్ ఆధారంగా బ్యారేజ్ దిగువన తగిన రీతిలో ఎనర్జీ డిస్సిపేషన్ ఏర్పాట్లను చేసేందుకు డిజైన్లను అందించాలని 2021 మార్చిలో ఈఎన్‌సీకి మళ్లీ ఎస్ఈ లేఖ రాశారు. రిటైర్డ్ ఈఎన్‌సీలతో కూడిన నిపుణుల కమిటీ 2022 మార్చిలో మేడిగడ్డతో పాటు ఇతర బ్యారేజ్‌ను సందర్శించి షూటింగ్ వెలాసిటీని తగ్గించాల్సిన అవసరముందని తెలిపారని, అయినా రివైజ్డ్ డిజైన్లు అందించకపోవడంతో బ్యారేజ్ కుంగింది అని ఎల్ అండ్ టీ ప్రాజెక్ట్ మేనేజర్ ఎంవీ రామకృష్ణా రాజు వివరంగా వెల్లడించారు.

దాంతో నీటిపారుదల శాఖ ఇచ్చిన డిజైన్లు, డ్రాయింగ్స్ సరైనవేనా ? అని పరీక్షించాల్సిన బాధ్యత మీకు లేదా ? అని కమిషన్ ఆయన్ను ప్రశ్నించగా, పీస్ రేటు కాంట్రాక్టు విధానంలో పనులు దక్కించుకున్న తమకు డిజైన్ల తయారీతో సంబంధం ఉండదని స్పష్టం చేశారు. ఆ డిజైన్లతో బ్యారేజ్ ను నిర్మించగలమా? లేదా? అన్న అంశాన్ని మాత్రం పరిశీలించినట్లు ఆయన వెల్లడించారు. గడువులోగా పూర్తి చేయాలని ఒత్తిడి ఉన్నా నాణ్యతలో రాజీపడలేదన్నారు. బరాజ్ నుంచి తొంబై వరకు కాంక్రీట్ నమూనాలకు విజిలెన్స్ విభాగం సేకరించి నాణ్యత పరీక్షలు నిర్వహిస్తే ప్రమాణాలకు మించిన నాణ్యత ఉన్నట్టు తేలిందని ఆయన చెప్పారు.

**లోపాలపై 'ఎల్ అండ్ టీ' మాజీ ఉద్యోగి లేఖ**

మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణంలో తప్పులు జరిగినట్టు కమిషన్‌లో అఫిడవిట్ దాఖలు చేసిన ఎల్ అండ్ టీ మాజీ ఉద్యోగి అమర్‌పాల్ సింగ్ వ్యవహారంపై స్పందించేందుకు ఎంవీ రామకృష్ణా రాజు నిరాకరించారు. లోపాలకు సంబంధించి సంస్థ అంతర్గత మెయిల్స్‌ను అమర్‌పాల్ సింగ్ ఆధారాలుగా సమర్పించినట్టు ఈ సందర్భంగా కమిషన్ గుర్తు చేసింది. అనధికారంగా సేకరించిన ఈ లేఖలను సాక్ష్యంగా పరిగణించలేమని స్పష్టం చేసింది. అమర్‌పాల్ తొలుత ప్రభుత్వంతో జరిగిన చర్చల్లో సంస్థ తరఫున పాల్గొన్నారని ఎల్ అండ్ టీ ప్రాజెక్ట్ మేనేజర్ ఎంవీ రామకృష్ణా రాజు కమిషన్‌కు తెలిపారు.

**ముందే హెచ్చరించిన ఐఐటీ ప్రొఫెసర్**

నిపుణుడు, ప్రొఫెసర్ రామరాజు బ్యారేజ్‌ను సందర్శించి 2022 వర్షాకానికి ముందే షూటింగ్ వెలాసిటీని తగ్గించే ఏర్పాట్లను తక్షణమే చేయాలని, లేకుంటే బ్యారేజ్ దెబ్బతింటుందని హెచ్చరించారని ఎల్ అండ్ టీ డీజీఎం రజనీష్ పి.చౌహాన్ తెలిపారు. బ్యారేజ్‌లో లోపాలను సరిదిద్దకపోవడంతో క్రమంగా తీవ్రత పెరిగి బ్యారేజ్ కుంగిందన్నారు. కుంగిపోయిన ఏడో బ్లాక్‌కు మరమ్మతులు సాధ్యం కాదని, పూర్తిగా దానిని తిరిగి నిర్మించక తప్పదని ఆయన అభిప్రాయపడ్డారు. నిర్మాణ సమయంలో బ్యారేజ్ డిజైన్లలో లోపం ఉన్నట్లుగా తమకు కనిపించలేదని కమిషన్ అడిగిన ప్రశ్నకు రజనీష్ చౌహాన్ బదులిచ్చారు.

## రాజకీయాలకు విజయసాయిరెడ్డి గుడ్ బై

జనవరి24ప్రజావినికిడి

వైసీపీ సీనియర్ నేత విజయసాయి రెడ్డి కీలక ప్రకటన చేశారు. రాజకీయాలకు గుడ్ బై చెప్పారు. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ఆయన శుక్రవారం ట్వీట్ చేశారు. శనివారం ఉదయం తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తానని పేర్కొన్నారు. ఇది పూర్తిగా వ్యక్తిగత నిర్ణయమని, ఏ పార్టీలోనూ చేరడం లేదని విజయసాయి రెడ్డి ఎక్స్ లో తెలిపారు. చంద్రబాబు కుటుంబంతో వ్యక్తిగత విభేదాలు లేవని, పవన్ కళ్యాణ్‌తో చిరకాల స్నేహం ఉందని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నాను. రాజ్యసభ సభ్యత్వానికి 25వ తేదీన రాజీనామా చేస్తున్నాను. ఏ రాజకీయపార్టీలో చేరడం లేదు. వేరే పదవులో, ప్రయోజనాలో లేక డబ్బు ఆశించి రాజీనామా చేరడంలేదు. ఈ నిర్ణయం పూర్తిగా నా వ్యక్తిగతం. ఎలాంటి ఒత్తిళ్లు లేవు. ఎవరూ ప్రభావితం చెయ్యలేదు. నాలుగు దశాబ్దాలుగా, మూడు తరాలుగా నన్ను నమ్మి ఆదరించిన వైఎస్ కుటుంబానికి రుణపడి ఉన్నాను.రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా అవకాశం ఇచ్చిన జగన్‌కు, తనను ఇంతటి ఉన్నతస్థాయికి తీసుకెళ్ళిన భారతమ్మకు సదా కృతజ్ఞుడిని. జగన్‌కు మంచి జరగాలని కోరుకుంటున్నా. పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా, రాజ్యసభలో ఫ్లోర్ లీడర్‌గా, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, పార్టీ, రాష్ట్ర ప్రయోజనాల కోసం చిత్తశుద్ధితో శక్తివంచన లేకుండా కృషి చేశా. కేంద్రానికి రాష్ట్రానికి మధ్య వారధిలా పనిచేశా. దాదాపు తొమ్మిది సంవత్సరాలు ప్రోత్సహించి కొండంత బలాన్ని, మనో ధైర్యాన్నిచ్చి తెలుగురాష్ట్రాల్లో నాకు గుర్తింపునిచ్చిన ప్రధాని నరేంద్ర మోడీకి, హోంమంత్రి అమిత్ షాకు ప్రత్యేక ధన్యవాదాలు. టీడీపీతో రాజకీయంగా విభేదించా. కానీ చంద్రబాబు కుటుంబంతో వ్యక్తిగతంగా విభేదాలు లేవు. పవన్ కళ్యాణ్ తో చిరకాల స్నేహం ఉంది. నా భవిష్యత్తు వ్యవసాయం. సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో ఆదరించిన రాష్ట్ర ప్రజలకు, మిత్రులకు, సహచరులకి, పార్టీ కార్యకర్తలకు ప్రతి ఒక్కరికీ పేరు పేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నానని విజయసాయి రెడ్డి ఎక్స్‌లో పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

(మొదటి పేజి తరువాయి)

వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే, సిఎంగా కెసిఆర్ ఉంటారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎంఎల్ఏ కెటిఆర్ అన్నారు. సిరిసిల్లలో శుక్రవారం పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన అనంతరం సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ ఛైర్‌పర్సన్‌లు, కౌన్సిలర్ల పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో స్థానిక తెలంగాణ భవన్‌లో వారిని సత్కరించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ..పదవీకాలం పూర్తయిన మున్సిపల్ ఛైర్‌పర్సన్లు, కౌన్సిలర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. బిఆర్ఎస్‌కు పోయింది అధికారమే కానీ ప్రజల అభిమానం కాదని, మనలోని పోరాట పటిమ దూరం కాలేదని అన్నారు. కాంగ్రెస్‌తో బిఆర్ఎస్‌ను ప్రజలు పోల్చుకుని చూస్తున్నారని, గత పాలనలో ప్రజలు ఒక్కరోజు కూడా కష్టాలు పడలేదన్నారు.కాంగ్రెస్ అబద్ధసే హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న గ్రామసభల్లో ప్రజలు కాంగ్రెస్‌పై తిరుగబడుతున్నారని అన్నారు. ప్రజాపాలనలో గత సంవత్సరం డిసెంబర్ నెలలో కోటి ఆరు లక్షల మంది దగ్గర దరఖాస్తులు తీసుకోగా, వాటిని బుట్టదాఖలు చేసి మళ్లీ దరఖాస్తులు కోరడంతో కేవలం జిరాక్స్ సెంటర్ల



వారు మాత్రమే బాగుపడుతున్నారని వ్యాఖ్యానించారు. గ్రామసభల్లో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీరు వల్ల ప్రజలు అధికారులపై తిరగపడుతున్నారని, దీనివల్ల అధికారులు ఇబ్బందులు పడాల్సి వస్తున్నదన్నారు. గ్రామ సభలకు కాంగ్రెస్ మంత్రులు, శాసనసభ్యులు ఎందుకు హాజరవడం లేదని నిలదీశారు. సోషల్ మీడియాపై కేసులు పెట్టడం, జైళ్లకు పంపడంపై దృష్టి తగ్గించి పాలనపై దృష్టి సారించాలని రేవంత్ సర్కార్‌కు హితవు పలికారు. ప్రభుత్వ ఏడాది పాలనలో రూ. లక్షా 40 వేల కోట్లు అప్పులు తెచ్చారన్నారు. గ్రామాల, పట్టణాల అభివృద్ధికి కొత్తగా నిధులివ్వకపోగా గతంలో బిఆర్ఎస్ ఇచ్చిన నిధులను నిలిపివేశారన్నారు. కాంగ్రెస్ నేతల మాటలు కోటలు దాటుతున్నాయని, చేతలు మాత్రం గడప దాటడం లేదన్నారు. బిఆర్ఎస్ ప్రణాళికాబద్ధంగా పనిచేయడం వల్ల గ్రామాలు పట్టణాలు వృద్ధి సాధించాయన్నారు. దేశంలో 3 శాతం కన్నా తక్కువ జనాభా ఉన్న తెలంగాణకు స్వచ్ఛతలో 30 శాతం అవార్డులు వచ్చాయన్నారు. సమష్టి కృషితోనే ఇది సాధ్యపడిందన్నారు. బిఆర్ఎస్ పాలనలో ఎప్పుడు ఆడ బిడ్డలు నీటికోసం బిందెలు, కుండలతో రో÷-డడెక్కలేదన్నారు. తెలంగాణలో ప్రస్తుతం క్రైమ్ రేట్ పెరిగిందని, మహిళలపై అత్యాచారాలు పెరిగిపోయాయని, గాలి మోటార్లలో తిరుగుతున్న మంత్రులు, ముఖ్యమంత్రి ప్రజా సమస్యలను గాలికి వదిలేశారన్నారు. కోటి 67 లక్షల మంది మహిళలు మహాలక్ష్మి పథకం క్రింద ఇచ్చే రూ.2500 కోసం ఎదురుచూస్తున్నారన్నారు. తులం బంగారం ఎటుపాయె అన్నారు.100 రోజుల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తామని 400 రోజులు గడిచినా ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు.ఈ కార్యక్రమంలో పారర్టీ నాయకులు చల్మెడ లక్ష్మీనర్సింహారావు, మాజీ ఎంఎల్ఏ సుంకె రవిశంకర్, పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ ఛైర్‌పర్సన్లు జిందం కళచక్రపాణి, రామతీర్థపు మాధవిరాజు, కౌన్సిలర్లు ఇతరులు పాల్గొన్నార

## బనకచర్ల విషయంలో హరీశ్ రావు చేసిన ఆరోపణలు సరికాదు

జనవరి24ప్రజావినికిడి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన బనకచర్ల ప్రాజెక్టు అంశంపై తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించారు. ఈ ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం అప్రమత్తంగా ఉందన్నారు. బనకచర్ల విషయంలో తమ ప్రభుత్వంపై హరీశ్ రావు చేసిన ఆరోపణలు సరికాదన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉత్తమ్ కుమార్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ హయాంలో నదీ జలాల విషయంలో చాలా నష్టం జరిగిందన్నారు.

తాము అధికారంలోకి వచ్చాక నష్టం తగ్గించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చాలా పొరపాట్లు చేసిందని, వాటిని తాము సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఏపీ నిర్మిస్తున్న బనకచర్లపై అభ్యంతరాలు తెలుపుతూ ఇప్పటికే కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖ రాశామన్నారు. ఏపీ పునర్విభజన చట్టానికి ఇది విరుద్ధమని, ఈ ప్రాజెక్టుకు నిధులు కేటాయించవద్దని కేంద్రాన్ని కోరామన్నారు

## టిడిఎస్ పథకం రద్దు కోరుతూ పిటిషన్

### తిరస్కరించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, జనవరి24ప్రజావినికిడి :ఆదాయపు పన్ను చట్టం కింద పన్ను వసూలుకు అనుసరిస్తున్న టీడీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఓ వ్యక్తి సుప్రీం కోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. దీనివల్ల ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతోందని తన వ్యాజ్యంలో పేర్కొన్నారు. అయితే, ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. దిల్లీ హైకోర్టును ఆశ్రయించాలంటూ పిటిషనర్‌కు సూచించింది.ప్రతిచోటా అనుసరిస్తున్న టీడీఎస్ విధానాన్ని రద్దు చేయాలంటూ న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ్ ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ఆయన తరఫున మరో లాయర్ అశ్వినీ దూబే ఈ వ్యాజ్యాన్ని వేశారు. టీడీఎస్ విధానం సమానత్వపు హక్కుతో పాటు అనేక ప్రాథమిక హక్కుల్ని ఉల్లంఘిస్తోందని పేర్కొన్నారు. ఎలాగైనా దీన్ని రద్దు చేయాలని కోరారు. దీనిపై వాదనలు విన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌ల సారథ్యంలోని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. లోపభూయిష్టంగా ఉన్న ఈ వ్యాజ్యాన్ని తాము విచారణకు స్వీకరించలేమని పేర్కొంది. టీడీఎస్ విధానం అన్ని దేశాల్లోనూ అమలవుతోందని గుర్తు చేసింది. కావాలంటే దిల్లీ హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌కు ధర్మాసనం సూచించింది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శనివారం 25 జనవరి 2025

# అక్రమ నిర్మాణదారులకు పూర్తిగా సహకరిస్తున్న డిసిపి సుస్మిత

## :ఎంఆర్ శ్రీనివాసరావు..

- -నాలుగు నెలలు గడిచిన కౌంటర్ వేయకపోవడం విడ్డూరం..
- -ఇప్పటివరకు పారాబైజ్ రిమార్క్స్ ఇవ్వక పోవడం టౌన్ ప్లానింగ్ డిసిపి నిర్లక్ష్యం కదా
- -టౌన్ ప్లానింగ్ డిసిపిలు, ఎసిపిలు లంచాలే లక్ష్యంగా విధులు నిర్వహణ...
- -జిహెచ్ఎంసి ఆదాయానికి గండికోడుతూ చెడ్డపేరు తెస్తున్న టౌన్ ప్లానింగ్ డిసిపి, ఏసిపిలు..
- -టౌన్ ప్లానింగ్ అధికారుల సిబ్బంది అవినీతిపై ఏసీబీ దాడులు చేయాలి..







ప్రజావినికిడి,(సికింద్రాబాద్):
బేగంపేట సర్కిల్ పరిధిలో టౌన్ ప్లానింగ్ విభాగం నందు అధికారుల బాధ్యతారహిత్యం తీవ్రస్థాయికి చేరిందని టీపీసీసీ సెక్రెటరీ ఎం ఆర్ శ్రీనివాసరావు ఆరోపించారు. సాక్షాత్ జిహెచ్ఎంసి కమిషనర్ కు ఫిర్యాదు చేసిన బేగంపేట సర్కిల్ టౌన్ ప్లానింగ్ డిసిపి సుస్మిత స్పందించడం లేదని ఉన్నత అధికారులు అంటే లెక్క లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది అన్నారు. బేగంపేట సర్కిల్ పరిధిలో కోర్టు స్టే లు ఉన్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా కావాలని డిసిపి సుస్మిత నిర్లక్ష్యం చేస్తున్నారని ఎం ఆర్ ఆరోపించారు. పద్మారావు నగర్ లో వెలుస్తున్న భారీ అక్రమ నిర్మాణాలకు కోర్టు స్టే సెప్టెంబర్ 2024 నాడు(ఓఎస్ 168/2024 వచ్చిందని 25 జనవరి 2025 వరకు కూడా కౌంటర్ వేయలేదు అంటే బేగంపేట సర్కిల్ టౌన్ ప్లానింగ్ డిసిపి స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎంత తీవ్రస్థాయిలో విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తూ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారో ఉన్నత అధికారులకె తెలియాలి. ప్రజల ఫిర్యాదులపై ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. నాలుగు నెలలు గడిచిన అక్రమ నిర్మాణం పై కోర్టులో కౌంటర్ వేయకుండా స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్లకు పారవేజ్ రిమార్క్స్ పంపకుండా డిప్యూటీ సిటీ ప్లానర్ సుస్మిత ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ఈ సమయంలో అక్రమ నిర్మాణదారుడు ఆగమేఘాల మీద అక్రమ నిర్మాణ పనులు చేస్తున్నారని తెలిసి కూడా అక్రమ నిర్మాణదారులకు ఏమైనా అమ్ముడుపోయారా.? అమ్ముడుపోతే ఎంతకు అమ్ముడుపోయారో తెలపాలని ఎం ఆర్ కోరారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో అక్రమంగా కోర్టు స్టేలు తీసుకువచ్చి కోర్టులకు తప్పుడు సమాచారాలు ఇచ్చి ఇలా అక్రమ మార్గంలో అక్రమ నిర్మాణాలు చేయడంపై టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనక భారీగా లంచాలే కారణమని పేర్కొన్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు సరైన సమయంలో పారవైజ్ రిమార్క్స్ ఇవ్వకుండా కౌంటర్లు వేయకుండా అక్రమ నిర్మాణదారులతో అంతర్గత ఒప్పందాలు చేసుకొని ఇలా చేస్తున్నారని ఎం ఆర్ శ్రీనివాస్ ఆరోపించారు. జిహెచ్ఎంసి కమిషనర్ కు,జోనల్ కమిషనర్ కు,డిప్యూటీ కమిషనర్ కు ఫిర్యాదులు చేసిన అధికారులు చర్యలు తీసుకోవాలని డీసీపీకి చెప్పిన వాళ్ళ ఆదేశాలను లెక్కచేయకుండా చిట్టబుట్ట దాఖలు చేసి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తుంటే ఎందుకు డీసీపీపై శాఖపారమైన చర్యలు నత అధికారులు తీసుకోవడం లేదని ఎం ఆర్ ప్రశ్నించారు. ఒక అధికారి ఇంత బహిరంగంగా అక్రమ నిర్మాణాలు ప్రోత్సహిస్తూ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తూ నాలుగు నెలలు గడిచిపోతున్న కౌంటర్ వేయకుండా అక్రమ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిసి కూడా విధుల పట్ల ఇంత ఘోరంగా నిర్లక్ష్యం చేస్తుంటే దీనిపై జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి, జోనల్ కమిషనర్ రవి కిరణ్ ఎందుకు షో కాజ్ నోటీసులు జారీ చేయలేదని ఆయన ప్రశ్నించారు. అధికారులందరూ ఏకమై ప్రభుత్వా ఆదాయానికి గండి కొడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారని దీనిపై ముఖ్యమంత్రి కి ఫిర్యాదు చేస్తానని ఎం ఆర్ శ్రీనివాస్ తెలిపారు.నిర్మాణాల పర్మిషన్ జిరాక్స్ కాపీలను నిర్మాణాల వద్ద అంటించాలని అధికారులకు తెలిసి ఎందుకు అంటించడం లేదన్నారు.టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది పర్మిషన్ కాపీలను కూడా ఎవరికి ఇవ్వకుండా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ అక్రమ నిర్మాణదారులకు సహకరిస్తూ అక్రమంగా కోట్లు సంపాదిస్తున్నారని దీనిపై ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేస్తారని ఎం ఆర్ తెలిపారు.ఇప్పటికైన జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి,జోనల్ కమిషనర్ రవికిరణ్ స్పందించి బేగంపేట సర్కిల్లో డిప్యూటీ సిటీ ప్లానర్ బాధ్యతారహిత్యంతో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ముఖ్యమంత్రి కి ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

---

## ఘనంగా ఆక్స్ఫర్డ్ స్కూల్ స్పోర్ట్స్ మీట్..




ప్రజావినికిడి,(ఎల్బీనగర్):జనవరి 24, ఆక్స్ఫర్డ్ స్కూల్ ఎల్బీనగర్ బ్రాంచ్ స్పోర్ట్స్ ఈవెంట్స్ కార్యక్రమాన్ని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ స్పోర్ట్స్ ఒలంపిక్స్ జనరల్ సెక్రెటరీ మల్లారెడ్డి హాజరయ్యారు.ఆక్స్ఫర్డ్ స్కూల్ స్థాపకులు ఫ్రాన్సిస్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, జ్జోసఫ్ రెడ్డి వెనకాల ఉండి స్కూల్ యాజమాన్యాన్ని విద్యార్థులను ప్రోత్సహిస్తూ స్పోర్ట్ మీట్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని సూచించటం జరిగింది. ప్రతి సంవత్సరము స్పోర్ట్స్ ఈవెంట్స్ కార్యక్రమాన్ని విజయవంతంగా ఆక్స్ఫర్డ్ స్కూల్ లో నిర్వహించటం జరుగుతుందని 26వ వార్షిక స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని ఎల్బీనగర్ బ్రాంచ్ సరూర్నగర్ స్టేడియం లో నిర్వహించటం జరిగింది 3రాష్ట్రాల్లో అక్సాఫర్ఫ్ స్కూల్ కి మొత్తం 35బ్రాంచ్ లు ఉన్నాయి.. ప్రతి బ్రాంచి నందు స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుందని రీజినల్ ఇన్చార్జి ఆరోగ్య రెడ్డి మీడియా ముందు వివరించటం జరిగింది. ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉండాలంటే స్పోర్ట్స్ అనేవి శరీరానికి కావాలని ప్రతిరోజూ క్రీడల్లో పాల్గొనాలని ఆయన చెప్పారు. వ్యాయామం అనేది శరీరానికి లేకపోతే మానసికంగా ఎదుగుదల తగ్గిపోయి విక్ గా ఉంటారని ఎదుగుదల సరిగా ఉంటే మానసికంగా ఆరోగ్యంగా పిల్లలు ఉంటారు.కావున విద్యార్థులు తప్పనిసరిగా క్రీడల్లో పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమాలన్నీ పిఈటీ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించటం జరుగుతుందని కార్యక్రమాల అనంతరం విజయం సాధించిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం ఉంటుందని చెప్పటం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆరోగ్యరెడ్డి తో పాటుగా పుణ్యవతి, గీత, రెహానా, పద్మావతి,లీలా లక్ష్మి, శివ. ప్రదీప్ పాల్గొనటం జరిగింది.

## జనవరి 26న “భారత మాత’ హారతి



ప్రజావినికిడి,(అంబర్ పేట్):
జనవరి 26న హైదరాబాద్,నెక్లెస్ రోడ్ లో “భారత మాత ఫౌండేషన్”ఆధ్వర్యంలో, భారత మాత మహా హారతి కార్యక్ర మ%శీ%లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని హారతి నివ్వనున్నారు. ఈ సందర్భంగా వారు ప్రాంగనాన్ని సందర్శించారు. సందర్శించినవారిలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం సంయుక్త కన్వీనర్ ఏడేల్లి అజయ్ కుమార్ పాల్గొన్నారు.

## రైతులకు ఎళ్లవేళలా అండగా ఉంటాం.. భరోసా ఇస్తున్నాం..

### ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ రైతు ఆత్మహత్యల అధ్యయన కమిటీ బృందం..





ప్రజావినికిడి,(ఆదిలాబాద్):
ఆదిలాబాద్ అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న ఆదిలాబాద్ జిల్లాలోని గుడిహత్నూర్ మండలం నేరడిగొండ తండాకు చెందిన ఆడే గజానంద్ రైతు కుటుంబాన్ని శుక్రవారం బీఆర్ఎస్ రైతు ఆత్మహత్యల అధ్యయన కమిటీ బృందం పరామర్శించింది. కమిటీ చైర్మన్,మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, సభ్యులు మాజీ మంత్రులు పువ్వాడ అజయ్,సత్యవతి రాథోడ్,జోగు రామన్న ఎమ్మెల్సీలు ఎంసీ కోటి రెడ్డి,యాదవ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, రసమయి బాలకిషన్, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ బాధిత కుటుంబం సాదకబాధలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ,కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో జరుగుతున్న రైతు ఆత్మహత్యలపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యయన కమిటీలు నియమించారన్నారు. అందులో భాగంగా నేడు ఇక్కడికి వచ్చామన్నారు. బీఆర్ఎస్ పార్టీ రైతులకు ఎళ్లవేళలా అండగా ఉంటుందని భరోసానిచ్చారు. అనంతరం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మృతుడు గజానంద్ కుటుంబానికి సొంత డబ్బులు రూ.లక్ష ఆర్థిక సహాయం అందజేశారు. ప్రజలను,రైతులను కాంగ్రెస్ మోసం చేస్తుందన్నారు. త్వరలోనే కేసీఆర్ నాయకత్వంలో మంచి వస్తాయన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ రైతు ఆత్మహత్యల అధ్యయనం కమిటీ చైర్మన్ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, సభ్యులు మాజీ మంత్రులు జోగు రామన్న,సత్యవతి రాథోడ్, పువ్వాడ అజయ్,ఎమ్మెల్సీలు కోటి రెడ్డి, యాదవ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్,బాజీ రెడ్డి గోవర్ధన్,రసమయి బాలకిషన్, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్,మాజీ సహకార యూనియన్ రాష్ట్ర చైర్మన్ రాజా వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మ తల్లికి పూజలు..

### హాజరైన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి... షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్.



ప్రజావినికిడి,(షాద్ నగర్):
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం 23వ వార్డు లక్ష్మీనరసింహ కాలనీ లో గల శ్రీ మైసమ్మ తల్లి దేవాలయంలో పట్టణ సాయి మిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం పుష్య మాసం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఇట్టి పూజ కార్యక్రమంలో ముఖ్య అతితులుగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి, షాద్ నగర్ పట్టణ మున్సిపాలిటీ చైర్మన్ కొందూటి నరేందర్, కౌన్సిలర్లు, నాయకులు, యూత్ సభ్యులు, భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్సీ, మున్సిపల్ చైర్మన్ కు భారీ బాణాసంచా కాలుస్తూ యూత్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ప్రతి సంవత్సరం పుష్య మాసంలో అమ్మవారికి నిర్వహించే పూజా కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేసినట్లు మలగారి సత్యనారాయణ తెలిపారు.ప్రతి నెల సంకష్ట చతుర్థి పూజా కార్యక్రమాలతో పాటు ప్రతి సంవత్సరం పుష్య మాసంలో అమ్మవారికి పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్న పట్టణ సాయి మిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మలగారి సత్యనారాయణ ను ప్రత్యేకంగా అభినందించారు. అమ్మవారి కృప ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఇందులో భాగంగానే భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆర్ కైలాస్ నాథ్,ఆర్ విజయ్,శ్రీశైలం, కుమార్,ఆర్ ప్రసాద్, భూషణ్ నరేష్, మల్లేష్,అగ్గనూరు రాజు,వజ్రం, నరసింహ, 28వ వార్డు గాంధీనగర్ కాలనీ స్థానికులు కోటిలింగం గౌడ్,శేరి శ్రీనివాస్ రెడ్డి, ఏ అభిలాష్,పి .ప్రవీణ్, పూర్ణచందర్,యువ నాయకులు శివా చారి,సుదీర్,మధు, గుట్ట రాజు,నాయకులు, యూత్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి..: ప్రత్యేక అధికారి ఉషా కిరణ్...

## అర్హులైన ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి... పిఎసిఎస్ చైర్మన్ బురుకుంట సతీష్..

ప్రజావినికిడి, (శంషాబాద్): జనవరి 24, ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రతిష్టా త్మకంగా చేపడుతున్న పథకాలను అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తామని ప్రత్యేక అధికారి ఉషాకిరణ్ తెలిపారు.శుక్రవారం శంషాబాద్ మండల పరిధిలోని నర్కుడ గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలో ప్రత్యేక అధికారి ఉషా కిరణ్,పి.ఏ.సి.ఎస్. చైర్మన్ బురుకుంట సతీష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా బురుకుంట సతీష్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు,కొత్త రేషన్ కార్డులు, అభ్యర్థుల ఎంపికలో పకడ్బందిగా చేపట్టాలని అన్నారు. అర్హులైన ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగించాలని అన్నారు.ఈ సందర్భంగా ఉషాకిరణ్ మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.సొంత స్థలం కలిగి ఉండి ఇల్లు లేని అర్హత గల నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపచేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాల






పరిశీలన అనంతరం అర్హుల జాబితాలో ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రాధాన్యత క్రమంలో అత్యంత నిరుపేద అర్హులకు పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు.జాబితాలో వివరాలు రాని వారు దరఖాస్తు చేసుకోవచ్చని,రేషన్ కార్డుల జారీలో నిబంధనలు పాటిస్తూ అర్హులైన అభ్యర్థుల వివరాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న వారి వివరాలు జాబితాలో రానప్పటికీ మండల ప్రజా పరిషత్ కార్యాలయాలో, ప్రజాపాలన సేవా కేంద్రాలలో, గ్రామసభలలో దరఖాస్తు చేసుకోవచ్చని, అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి ఆహార భద్రత రేషన్ కార్డు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.రేషన్ కార్డు దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. వ్యవసాయ యోగ్యం గల భూమికి రైతు భరోసా ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద నిరు పేద కూలీలు,వ్యవసాయ కూలీలు,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులు పని చేసిన కుటుంబాలను గుర్తించి,అర్హత మేరకు అర్హులైన లబ్ధిదారులకు పథకం వర్తింపజేయడం జరుగుతుందని తెలిపారు.అర్హులైన వారి జాబితాను చదివి వినిపించిన అనంతరం జాబితాలో లేని వారి నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వజ్ర లింగం,గడ్డం శేఖర్ యాదవ్,తొంట అశోక్,మాజీ ఎంపీటీసీలు,మాజీ సర్పంచ్లు,మాజీ వార్డు సభ్యులు,నర్కుడ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రోగుల సహాయకులకు అన్నదానం..



ప్రజావినికిడి, (నాంపల్లి): అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి డాక్టర్. సయ్యద్ మసీదుల్లా హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో ఎం.ఎన్.జే. క్యాన్సర్ ఆసుపత్రి ఆవరణలో నిరుపేద రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ బెంజమిన్, హైదరాబాద్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కే.ఆర్.రాజ్ కుమార్,ఉపాధ్యక్షులు కురాడి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి వైదిక్ శాస్త్ర, సభ్యులు ముఖీమ్ ఖురేషి, శ్రీధర్ నాయుడు,కేంద్ర సంఘ క్రీడా కార్యదర్శి బోలిగిద్ద శంకర్, ఏ.పీ.ఆర్.ఓ. మొహమ్మద్ వహీద్, ముస్తఫా షరీఫ్, సయ్యద్ జమాల్ జాంగిర్,ఆస్పత్రి కార్యదర్శి చంద్రశేఖర్, సభ్యులు సాయి కృష్ణ పాల్గొన్నారు.డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ తన తల్లిదండ్రుల పేరు మీద వివిధ కార్యక్రమాలు చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని, కుటుంబ సభ్యుల, మిత్రులు, ప్రభుత్వ ఉద్యోగుల ప్రోద్భలంతో మంచి కార్యక్రమాలు చేస్తున్నందుకు భగవంతునికి సదా రుణపడి ఉంటానని తెలిపారు.

# బడ్జెట్ స్కూల్స్ పరిరక్షణ ధ్యేయంగా బిస్మాట్ ఆవిర్భావం..

## తెలంగాణ బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ ఎన్నిక..




ప్రజావినికిడి, (హైదరాబాద్):బడ్జెట్ స్కూల్ చిన్న తరహా స్కూల్స్ పరిరక్షణ ధ్యేయంగా శుక్రవారం బి స్మాట్ కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. 25 జిల్లాల నుండి వచ్చిన ప్రైవేట్ స్కూల్స్ ప్రతినిధులు కత్తి వెంకటస్వామి ఎన్నికల అధికారిగా వారి పర్యవేక్షణలో అందరి మద్దతుతో రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.రాష్ట్ర అధ్యక్షులుగా శ్రీపతి శేఖర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకన్నారు. ప్రధాన కార్యదర్శిగా సిద్దిపేట జిల్లాకు చెందిన జగ్గు మల్లారెడ్డి, కోశాధికారిగా హైదరాబాద్ కు చెందిన జె.శ్రీనివాస్ రావు,రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గుజ్జ సత్యం,షేక్ షరీఫ్, కె.దయాకర్ రెడ్డిని, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా పి.జలందర్ రెడ్డి సలహదారుడిగా రాధాకృష్ణ, టీ.బుచ్చిరెడ్డిని ఎన్నుకోవడం జరిగింది. ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలకు పరిష్కారం చూసే విధంగా కృషి చేస్తామని నూతనంగా ఎన్నుకోబడిన రాష్ట్ర కార్యవర్గం తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య, స్థానిక ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీ ఏవియన్ రెడ్డి,కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎఐసిసి ఓబీసీ కత్తి వెంకటస్వామి విచ్చేసి కొత్తగా స్థాపించిన బి స్మార్ట్ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి రికాగ్నైజడ్ మేనేజ్మెంట్స్ అసోసియేషన్రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జి.నారాయణ రెడ్డి, కార్యదర్శి ఏ.భరత్ కుమార్, కోశాధికారి సిహెచ్ మీనెందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# చౌదర్ గూడ లో బొల్లెవాని చెరువు అంచున

# భారీ అక్రమ నిర్మాణం..

**- చెరువుకు పొంచి ఉన్న ముప్పు.. - 111 జీవో నిబంధనలకు తూట్లు..**

**- పట్టించుకోని అధికారులు.. - పంచాయతీ అధికారుల అవినీతితో దర్జాగా నిర్మాణం..**





ప్రజావినికిడి,(శంషాబాద్): చెరువులు కుంటలు కాపాడాలని ప్రభుత్వము ఒకవైపు పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తుంటే వాటితో మాకేం పని అంటూ కొంతమంది పంచాయతీ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

### 111 జీవో నిబంధనలకు తూట్లు

111 జీవో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై స్థానిక పంచాయతీ మండల పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం పలు అనుమానాలకు తావిస్తున్నది. ఈ అక్రమ నిర్మాణం వల్ల ఆ చెరువు ఉనికిప్రమాదం ఏర్పడింది.

### బొల్లెవాని చెరువు ఉనికికే ప్రమాదం

శంషాబాద్ మండల పరిధిలోని చౌదర్ గూడ రెవెన్యూలో బొల్లెవాని చెరువు విస్తరించి ఉన్నది. ఈ చెరువు ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ సమీపంలో గత ఆరు నెలల నుంచి పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణం జరుగుతున్నది. అక్రమ నిర్మాణం వల్ల చెరువు ఉనికికే ప్రమాదం ఏర్పడింది. అయిప్పటికీ స్థానిక పంచాయతీ కార్యదర్శి అక్రమ నిర్మాణాన్ని ఆపడానికి ఎలాంటి ప్రయత్నం చేయడం లేదు.అక్రమ నిర్మాణం వల్ల చెరువుకు ముప్పు పొంచి ఉందని తెలిసి కూడా

### పంచాయతీ కార్యదర్శికి భారీ ఎత్తున ముడుపులు ..?

చెరువు అంచున భారీ అక్రమ నిర్మాణం 111 జీవో నిబంధనలకు వ్యతిరేకంగా ఏలాంటి అనుమతులు లేకుండా జరుగుతుంటే పంచాయతీ కార్యదర్శి పట్టించుకోవడంలేదని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. పంచాయతీ కార్యదర్శికి భారీ ఎత్తున ముడుపులు ముట్టినట్లు స్థానికంగా గుసగుసలు వినిపిస్తున్నాయి. చెరువు ఉపరితలంపై అక్రమ నిర్మాణాలు అడ్డుకోవాలని పంచాయతీ అధికారికి స్థానికులు వివిధ రూపాల్లో ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవు.

పంచాయతీ కార్యదర్శి పట్టించుకోకపోవడంలో మతలబు ఏమిటోనని స్థానికులు చర్చించుకుంటున్నారు. అయితే చెరువు అంచున సుమారు 1000 గజాల విస్తీర్ణంలో భారీ నిర్మాణం జరుగుతుంటే దాన్ని ఆపడానికి ఎలాంటి ప్రయత్నాలు చేయడం లేదు.

### నిర్మాణం పూర్తయితే అంతే సంగతి...

అక్కడ నిర్మాణం పూర్తయితే చెరువు సంగతి అంతేనని ఇక చెరువుందనే ఆలోచన మానుకోవాల్సి వస్తుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణం పూర్తయిన తర్వాత అక్కడ విందులు, వినోదాలు జరిగి వెలువడే మురుగు , ప్లాస్టిక్ వ్యర్థాలు నేరుగా చెరువులోకి వెళ్లడం తప్ప మరో ప్రత్యామ్నాయం లేదు. దీంతో అక్కడ స్థానిక రైతులు, మత్స్యకారుల జీవనం అగమ్యగోచరంగా తయారవుతుంది.

కొంతమంది అధికారులు ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి అక్రమార్కులకు వత్తాసు పలకడం వల్ల చెరువుల పరిధిలో అక్రమ నిర్మాణంలో జోరు అందుకుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి భారీ అక్రమ నిర్మాణాలపై. నిర్లక్ష్యంగా వ్యవహరించిన పంచాయతీ కార్యదర్శి పై కూడా చర్యలు తీసుకోవాలని


# దేవాలయంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సహకారం..




ప్రజావినికిడి,(షాద్ నగర్): షాద్ నగర్ పట్టణంలోని హాజిపల్లి రోడ్డు విజయనగర్ కాలనీ లోని శ్రీ వీరాంజనేయ సహస్ర లింగేశ్వర స్వామి దేవాలయంలో అభివృద్ధి పనులకు ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఆర్థిక సహకారం అందించారు. దేవాలయ ప్రాంగణంలో చేపట్టిన అభివృద్ధి పనులు, బండలు వేయడానికి ఇతర అవసరాల నిమిత్తం దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు రూ. 50,000 ( యాభై వేల రూపాయలు ) ఇచ్చారు.ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాలు పంచుకోవడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా నవీన్ రెడ్డి అన్నారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు నవీన్ రెడ్డిని శాలువాలతో సన్మానించారు. 7ఎఫ్ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు జి బాలగోపాల్ ,వెంకట్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి , వెంకటరెడ్డి,భగవంత్ గౌడ్,సురేందర్ గౌడ్ , సుమదీప్ (బబ్లు), తదితరులు పాల్గొన్నారు..

### రాజీవ్ గాంధీ అల్ ఇండియా అండర్ 19 టీ- 20 క్రికెట్ చాంపియన్ షిప్..

# టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..





ప్రజావినికిడి,(హైదరాబాద్):హైదరబాద్ లోని ఎల్బీ స్టేడియం లో నిర్వహిస్తున్న 18 వ రాజీవ్ గాంధీ అల్ ఇండియా అండర్ 19 టీ- 20 క్రికెట్ చాంపియన్ షిప్ టోర్నమెంట్ ప్రారంభోత్సవజె కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు.ఈ క్రీడ పోటీలను మాజీ ఎంపీ, ఏఐసీసీ సెక్రటరీ వి. హనుమంత్ రావు ప్రతి ఏటా నిర్వహిస్తున్నారు.ఈ క్రీడ పోటీల్లో శ్రీలంక,మలేషియా,దుబాయ్ తో పాటు 12 రాష్ట్రాల జట్టులు పాల్గొంటున్నాయి.ఈ కార్యక్రమం లో పిసిసి అద్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివ సేన రెడ్డి,ఎమ్మెల్సీ లు బాల్మూర్ వెంకట్,తీన్మార్ మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్య వైద్యం అనేవి భారతదేశానికి రెండు కండ్లు..



ప్రజావినికిడి,(షాద్ నగర్): తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుతం కొత్త రేషన్ కార్డుల దరఖాస్తు కార్యక్రమాన్ని మొదలుపెట్టిన సందర్భంగా 100లో 95 కుటుంబాలు తెల్ల రేషన్ కార్డు అప్లై చేయడానికి దరఖాస్తు చేసుకుంటున్నారు.

తెల్ల రేషన్ కార్డు ఉన్న వారే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఆరోగ్య శ్రీ మరియు ఆయుష్మాన్ భారత్ కార్డుకు అర్హులు.ఆరోగ్య బీమాను తెల్ల రేషన్ కార్డు నుండి మినహాయించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను రెండు చేతులు జోడించి హృదయపూర్వకంగా కోరుచున్నాం.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ యొక్క ఆరోగ్య బీమా వసతిని పేదలకు మరియు మధ్య తరగతి కుటుంబాలకు ఉచితంగా వైద్య సేవలను అందించాలని కోరుచున్నాము.కరోనా లాంటి మహమ్మారి విజ్రుంబించిన సమయంలో లక్షలకు లక్షలు ఆస్పత్రుల బిల్లులు చెల్లించలేక ఎంతోమంది ప్రాణాలు వీడి వారి కుటుంబాల ఆర్థనాదాలను కల్లారా చూశాం చాలామంది ప్రజలు తెల్ల రేషన్ కార్డు అప్లై చేసుకోవడానికి గల ముఖ్య కారణం ఉచిత ఆరోగ్య భీమా ఎందుకంటే చాలా కుటుంబాలు ఈ రోజున భోజన సదుపాయానికి ఇబ్బంది పడకపోయినా ఆరోగ్యపరంగా ఆసుపత్రిలో పాలై 100 కుటుంబాలలో 95 కుటుంబాలు ఇంట్లో ఉన్న వ్యక్తి అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# వక్ఫ్ సవరణ జెపిసిలో గందరగోళం

## సమావేశం నుంచి విపక్ష ఎంపి సస్పెన్షన్



ప్రజావినికిడి,(హైదరాబాద్):
వక్ఫ్ సవరణ బిల్లుపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ లో భాగమైన ప్రతిపక్ష ఎంపిలు శుక్రవారం సస్పెండ్‌కు గురయ్యారు. సస్పెండ్‌కు గురైన ఎంపిలలో మహ్మద్ జావైద్, కళ్యాణ్ బెనర్జీ(టిఎంసి), ఎ.రాజా (డిఎంకె), అసదుద్దీన్ ఒవైసీ, నాసీర్ హుస్సేన్ (ఎఐఎంఐఎం), మొహిబుల్లా నద్వీ, ఎం అబ్దుల్లా (ఎస్‌పి), అరవింద్ సావంత్, నదీముల్ హక్ (శివసేన యుబిటి), ఇమ్రాన్ మసూద్ ( కాంగ్రెస్)లకు చెందినవారు ఉన్నారు. బిజెపి సమావేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతోందని ప్రతిపక్ష ఎంపి, టిఎంసి నేత కళ్యాణ్ బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశం కోసం ఢిల్లీకి చేరుకున్న తర్వాత సభకు సంబంధించిన అంశాలు, తేదీలను మార్చినట్లు చెప్పారని అన్నారు. ఫిబ్రవరి5న జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం సమావేశాన్ని ముగించేందుకు బిజెపి త్వరపడుతోందని కళ్యాణ్ బెనర్జీ మండిపడ్డారు. జనవరి 21 వరకు టూర్ ఉందని, జనవరి 24,25 తేదీల్లో సమావేశం ఉంటుందని టూర్ ముగిసిన తర్వాత రాత్రి నోటీసు ఇచ్చారని అన్నారు. జనవరి 30,31 తేదీలకు వాయిదా వేయాలని ఎ.రాజా సహా పలువురు చైర్మన్‌ను అభ్యర్థించారని, కానీ వారు నిరాకరించారని అన్నారు. జనవరి 22 సాయంత్రం 4.00 గంటలకు సవరణ అందించాలని తమకు నోటీసులు పంపారని అన్నారు. మొదట క్లాజ్ వారీగా చర్చ జరపాలని నిర్ణయించారని, గురువారం రాత్రి ఇక్కడకి రాగానే, జనవరి 27న సమావేశాన్ని షెడ్యూల్ చేశామని మాటమార్చిందని అన్నారు. జెపిసి సమావేశంలో ప్రతిపక్షాల ప్రవర్తన పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఉందని బిజెపి ఎంపి నిషికాంత్ దూబే ఆరోపించారు. సభలో ప్రతిపక్షాలు గందరగోళం సృష్టించాయని అన్నారు. తదుపరి సమావేశం జనవరి 27 ఉంటుందని, జనవరి 29న సమర్పణ ఉంటుందని అన్నారు. ప్రతిపక్షాలు ముఖ్యంగా అసదుద్దీన్ ఒవైసీ, జమ్ముకాశ్మీర్ ప్రతినిధులు పాల్గనలేదని, మిర్వాయిజ్ ఉమర్ ఫరూక్‌ను ఆహ్వానించామని చెప్పారని అన్నారు. ప్రతిపక్షాల సూచన మేరకు క్లాజ్ వారీగా చర్చ జరిపేందుకు చైర్మన్ సమావేశాన్ని వాయిదా వేశారని నిషికాంత్ మాట మార్చారు. సమావేశం జనవరి 27న జరగుతుందని, జనవరి 29న స్పీకర్‌కు సమర్పిస్తామని దూబే అన్నారు.

# రాజమండ్రి విమానాశ్రంలో ప్రమాదం

## క్రెయిన్ తెగిపడి కార్మికుడికి గాయాలు



రాజమండ్రి, ప్రజావినికిడి :
రాజమండ్రి విమానాశ్రయంలోని నూతన టెర్మినల్ భవన నిర్మాణంలో ప్రమాదం చోటు చేసుకుంది. క్రెయిన్ వైర్ తెగి టర్మినల్ భాగం కిందపడింది. ఈ ప్రమాదంలో ఒక కార్మికుడికి గాయాలైనట్లు తెలుస్తోంది. ఇటీవల నూతన టెర్మినల్ భవన నిర్మాణాలను పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పరిశీలించిన విషయం తెలిసిందే. అయితే కొద్ది రోజులకే నూతన టెర్మినల్ భవన నిర్మాణం వద్ద ఈ ప్రమాదం జరిగింది. రాజమండ్రి ఎయిర్‌పోర్టులో కొత్త టెర్మినల్ భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. దీనికి సంబంధించి కొంత మంది కార్మికులు స్టీల్ స్టెక్చర్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలో ఒక స్టీల్ స్ట్రక్చర్ కిందకు కూలిపోయింది. దీనిపై ఎయిర్‌పోర్టు డైరెక్టర్ జ్ఞానేశ్వరరావు మాట్లాడుతూ.. ఎయిర్‌పోర్టు నూతన టెర్మినల్ భవనానికి సంబంధించిన స్టీల్ స్ట్రక్చర్ కొంతభాగం నేలకొరిగిందని తెలిపారు. ఈ ప్రమాదంలో ఒక వ్యక్తికి స్వల్ప గాయాలు అయ్యాయని.. ఇది పెద్ద ప్రమాదమేమీ కాదని ఎయిర్‌పోర్టు డైరెక్టర్ వెల్లడించారు.

# బడ్జెట్ స్కూల్స్ పరిరక్షణ ధ్యేయంగా బి స్మార్ట్ ఆవిర్భావం..

## తెలంగాణ బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ ఎన్నిక



ప్రజావినికిడి,(హైదరాబాద్):
బడ్జెట్,చిన్నతరహా స్కూళ్ల పరిరక్షణే ధ్యేయంగా,సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అసోసియేషన్ ను కృషి చేయాలని ఎంపీ రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఏర్పాటు పేర్కొన్నారు.శుక్రవారం తెలంగాణ బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (బిస్మార్ట్) ఆవిర్భావ సభను తుర్కయంజాల్ శుభం కన్వెన్షన్‌హాలులో నిర్వహించిన కార్యక్రమంలో యం.పి.ఆర్. కృష్ణయ్య,ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్సీ ఏవియన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. 20 జిల్లాల ప్రైవేట్ స్కూల్స్ పాల్గొనగా కత్తి వెంకటస్వామి ఎన్నికల అధికారి పర్యవేక్షణలో ఎన్నుకొన్నారు. నూతన కమిటీలో రాష్ట్ర అధ్యక్షులుగా శ్రీపతి శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జగ్గం మల్లారెడ్డి, కోశాధికారిగా జె.శ్రీనివాస్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గుజ్జ సత్యం,షేక్ షరీఫ్,కె.దయాకర్ రెడ్డిని,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా పి.జనార్దన్ రెడ్డి సలహదారుడిగా రాధాకృష్ణ, టీ.బుచ్చిరెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలకు పరిష్కారం చూసే విధంగా కృషి చేస్తామని నూతనంగా ఎన్నుకోబడిన రాష్ట్ర కార్యవర్గం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జి.నారాయణ రెడ్డి, కార్యదర్శి ఏ.భరత్ కుమార్,కోశాధికారి సిహెచ్.మీనెంబర్ రావు పాల్గొన్నారు.

## కేంద్రప్రభుత్వ ఉద్యోగాలలో వర్గీకరణ అమలుచేయాలి..

# వర్గీకరణపై కేంద్రం వైఖరి స్పష్టం చేయాలి.

మాదిగ హక్కుల దండోరా.. రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశం..

ముఖ్య అతిధిలుగా విచ్చేసిన:రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ మాదిగ..

రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డా:పేరుమాండ్ల రామకృష్ణ..

రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు..రోజా రాణి..భవాని రెడ్డిమహిళా స్టేట్ ఇంచార్జ్...మాదిగ హక్కుల దండోరా (యం ఎచ్ డి)





ప్రజావినికిడి,(హైదరాబాద్):
ఎస్సీ వర్గీకరణ అంశంలో సుప్రీం కోర్టు సానుకూల తీర్పు ఇచ్చిన నేపద్యంలో రాష్ట్రంలో వెంటనే వర్గీకరణ అమలు చేయాలని,దానితో పాటు కేంద్రప్రభుత్వ పరిదిలోని ఉద్యోగాలలో వర్గీకరణ అమలు జరిగేలా కేంద్ర ప్రభుత్వం చట్టం చేయాలని మాదిగ హక్కుల దండోరా (యంఎచ్ డి) రాష్ట్ర అధక్షలు రేగుంట సునీల్ మాదిగ డిమాండ్ చేశారు. గౌరవ అధ్యక్షులు డాక్టర్ పెరుకూండ్ల రామకృష్ణగా ఆధ్వర్యంలో శుక్రవారం రోజున హచ్చిగూడ సుప్రబాత్ హోటల్ జరిగేన సమావేశంలో జాతీయ ఎస్సి,ఎస్టి ఉపాధాయ సంఘం కవస్థాపకులు కొమ్ముల బాబుగారు,భూరక్షణ సమితి అధ్బర్గాలు బుగ్గమై సన్న అతిధులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,
వర్గీకరణ అంశం సుప్రీం కోర్టు తీర్పు తర్వాత కేంద్రం మౌనం వహిస్తుంది. రాష్ట్రాలను స్పష్టమైన ఆదేశాలు ఎందుకు జారీ చేయడం లేదని ప్రశ్నిస్తున్నాం.మరో వైపు రాష్ట్రంలో కూడా ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలచెట్టుకునే విధంగా రాష్ట్రంలో వెంటనే వర్గీకరణ అమలు చేయలి..రాష్ట్రంలోని లెదర్ పార్కులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేయాలి. లెదర్ ఇండస్ట్రీకి చైర్మన్ ను నియమించాలని కోరుతూ,
ప్రైవేటు రంగంలో కూడా రిజర్వేషన్లు కల్పించి వర్గీకరకా అనులు చేయాలి..కేంద్ర ప్రభుత్వం ప్రైవేటు రంగాన్ని ప్రోతహిస్తూ ఉంటే ప్రైవేటులో రిజర్వేషన్లు లేని కారణంగా అణగారిన వర్గాలు తీవ్రంగా నష్ట పోతున్నారు. ప్రభుత్వరంగానికి పెద్దపీట వేయాలని కోరుతున్నాం.అలాగే ప్రైవేటులో సైతం రిజర్వేషన్లు కల్పించి అందులో వర్త కరణ చేయాలని డిమాండ్ చేస్తున్నాం.రాష్ట్రంలో మాదిగలకు 10% రిజర్వేషన్లు కల్పించాలని ఎందుకంటే ఎస్ సి ఓ లో 74% మాదిగల ఉన్నారని తెలియ చేస్తున్నాం.అలాగే ఎస్సేల జనాభాకు అనుగుకాంగా రిజర్వేషన్ల శాతాన్ని పెంచాలని కోరుతున్నాం.వర్గీకరణ,లెదర్ పార్కుల అభివృద్ధి కొరకు పిబ్రవరి నెలలో ధర్నాలు,నిర్వ హించి వర్తకరడా కొరు ఉదమిస్తామని తెలిఅయ చేస్తున్నాం.అని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అద్యక్షులు పెరుమాండ్ల రామకృష్ణ రాష్ట్ర అద్యక్షులు




రేగుంట.సునిల్ మారంగ ఎస్.సిస్ట్ జాతీయ వ్యస్థల కొమ్ము బాబు మాదిన రాష్ట్ర చరణం అద్యక్షులు బుగ మైసయ్య మాదిగ హక్కుల దంగర రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎకటి.జనార్ధన్ మాదిగ కప్పంపల్లి మాదిగ రాష్ట్ర మహిళా అవ్యక్షులు.అందె భవాని రెడ్డి గారలు రానా రాజ,చర్మకాటల సంక్షేమ సంఘం రాష్ట్ర అనస ఇటికాల, సంధ్య,ఎంకపిల్లి రాజేందర్ కారు వడ్లూరి శ్రీనివాస్, కాడరి,రమేష్ గాణ చిలుక రాజేశం తదితరులు పాల్గోన్నారు.అలాగేఈ కార్యక్రమంలోమహిళా నాయకురాలుకటేపొగు సుబ్బమ్మ,గున్న సంధ్య,ఆధారి సరితా,మేథారి ప్రవళికసరళ శిల్ప,తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ పిసి ఆదిత్య కు

## దాదా సాహెబ్ పాల్కే ఇంటర్నేషనల్ అవార్డ్..






ప్రజావినికిడి,(హైదరాబాద్):
సినీ రంగంలో నిత్య ప్రయోగశీలి దర్శకుడు డాక్టర్ పిసి ఆదిత్య మరో ప్రతిష్టాత్మక పురస్కారం వరించింది.మన దేశానికి సినిమా అనే అద్భుత కాలం పరిచయం చేసిన భారతీయ చలన చిత్ర పితామహుడు దాదాసాహెబ్ ఫాల్కే జ్ఞాపకార్థం అందించే సినీ పురస్కారాలలో భాగంగా ఇటీవల ముంబైలో జరిగిన అవార్డుల కార్యక్రమంలో దక్షిణ భారత సినీ రంగం నుండి తెలుగు దర్శకుడు డాక్టర్ పిసి ఆదిత్యను ఎంపిక చేశారు. గమనిక ఈ అవార్డు కేంద్ర ప్రభుత్వం ఇచ్చేది కాదు ముంబైకి చెందిన ప్రముఖ సంస్కృతి సంస్థ అందించింది.2వ, దాదా సాహెబ్ పాల్కే ఇంటర్నేషనల్ అవార్డ్స్. 2025కు ఆదిత్య కు అందించారు.సంస్థ అధినేత ఆమోల్ భగవత్ మాట్లాడుతూ, భారతీయ సినిమా సృష్టికర్త దాదా సాహెబ్ ఫాల్కేపేరిట అందించాము.సినీ రంగంలో ఎన్నో ప్రయోగాలు చేస్తూ ఇంకా సేవ చేస్తున్న పీసీ ఆదిత్య కు ఇవ్వడం మా సంస్థ గర్వం గా ఫీల్ అవుతుంది అన్నారు. అవార్డు గ్రహీత ఆదిత్య స్పందిస్తూ పదేళ్ల క్రితం దాదాఫాల్కేజన్మ స్థలం నాసిక్ లో తొలిసారి గా దాదా ఫాల్కేఅవార్డు అందుకున్నానని, రెండవ సారి ముంబయి లో దాదా ఫాల్కే స్మారక మెమోరియల్ అవార్డు అందుకోవడం ఆనందం గా ఉంది అన్నారు.ఈ స్ఫూర్తి తో మరి కొంత మంది నూతన నటి నటుల్ని, సాంకేతిక నిపుణులు ని సిని రంగానికి పరిచయం చేస్తానని మాట ఇచ్చారు.ఈ సందర్భంగా ఆదిత్య ను అతని అభిమానులు మిత్రులు అభినందించారు.

# మీర్‌పేట్ మర్డర్ కేసులో మరింత లోతుగా విచారణ

-కాలిన స్థితిలో దొరికిన మాధవి వెంట్రుకలు - ఇంట్లోనే కాల్చివేసినట్లు భావిస్తున్న పోలీసులు..

-డీఎన్ఏ పరీక్షల కోసం ల్యాబ్‌కు తరలింపు

ప్రజావినికిడి,(హైదరాబాద్):
హైదరాబాద్‌లోని మీర్‌పేట్ మహిళ మర్డర్ కేసులో సంచలన విషయాలు వెలుగుచూస్తున్నాయి. ఇప్పటికే పోలీసులు రెండుసార్లు సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేశారు. నిందితుడు గురుమూర్తి పోలీసులకు పొంతన లేని సమాధానాలు చెబుతున్నట్లు తెలుస్తోంది. గురువారం పిల్లల స్టేట్మెంట్‌ను రికార్డు చేశారు. సంక్రాంతికి ఊరెళ్లి వచ్చిన తర్వాత కూతురు అమ్మ ఎక్కడ అని అడిగితే తన తండ్రి మౌనంగా ఉండిపోయినట్లు చెబుతోంది. ఇంట్లో భరించలేని దుర్వాసన వచ్చిందని పోలీసులకు చెప్పినట్లు సమాచారం. అటు, గురుమూర్తి ఇంటిని పోలీసులు మరోసారి తనిఖీ చేశారు. గురుమూర్తి తన భార్య మాధవి శరీర భాగాలను ఇంట్లోనే కాల్చిన ఆనవాళ్లను గుర్తించారు. మాధవి హెయిర్ శాంపిల్స్ కాలిన స్థితిలో దొరికాయి. వీటికి డీఎన్ఏ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఆ నివేదిక ఆధారంగా నేర నిరూపణ సాధ్యమని భావిస్తున్నారు. ఇన్‌ఫ్రారెడ్ టెక్నాలజీ ద్వారా ఇంట్లో రక్తపు మరకలు గుర్తించారు. నిందితుడు గురుమూర్తి పూటకో మాట చెబుతూ పొంతన లేని సమాధానాలు చెప్తుండడంతో పోలీసులు షాక్



అవుతున్నారు. తన భార్యను తానే చంపినట్లు నేరం అంగీకరించిన నిందితుడు.. ఆ తర్వాత ఆధారాలు ఏమైనా ఉన్నాయా.? అంటూ పోలీసులనే ప్రశ్నించినట్లు తెలుస్తోంది. తాను కోర్టులో తేల్చుకుంటానంటూ వారికి సవాల్ చేసినట్లు సమాచారం. అటు, ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. చుట్టుపక్కల వారు కొందరు ఇళ్లకు తాళాలు వేసుకుని బంధువుల ఇళ్లకు వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. ప్రకాశం జిల్లా రాచర్ల మండలం జేపీ చెరువుకు చెందిన గురుమూర్తి ఈ నెల 15న భార్య వెంకటమాధవిని హత్య చేశాడు. వీరు రంగారెడ్డి జిల్లా మీర్ పేట్ పీఎస్ పరిధిలోని బాలాపూర్ మండలం జిల్లెలగూడ న్యూ వెంకటేశ్వర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. భార్యను చంపడానికి ముందే పిల్లలను పండగ సెలవులకు హైదరాబాద్‌లోనే ఉంటున్న తాతగారి ఇంటికి పంపేశాడు. సంక్రాంతి రోజున భార్యను హత్య చేసిన అనంతరం మటన్ నరికే కత్తితో మృతదేహాన్ని ముక్కలు చేశాడు. ఆ తర్వాత శరీర భాగాలను కుక్కర్ లో ఉడికించాడు. అనంతరం వాటిని రోకలితో దంచి పొడి చేశాడు. ఆ పొడిని జిల్లెలగూడ చెరువులో పడేశాడు. ఈ నెల 17న అత్తగారికి ఫోన్ చేసి భార్య కనిపించడం లేదని చెప్పాడు. కూతురు అదృశ్యంపై వారు ఈ నెల 18న పోలీసులకు ఫిర్యాదు చేయగా.. విచారించిన పోలీసులు భర్త గురుమూర్తిపై అనుమానంతో తమదైన శైలిలో విచారించగా అసలు నిందితుడని తేలింది. భార్యను చంపడానికి ముందు ఓ కుక్కను చంపి ముక్కలుగా నరికి ట్రయల్ వేసినట్లు పోలీస్ విచారణలో వెల్లడైంది. అయితే, తొలుత అనుమానంతోనే భార్యను హత్య చేసినట్లు భావించిన పోలీసులకు విచారణలో మరిన్ని విషయాలు తెలిశాయి. నిందితునికి మరో మహిళతో అక్రమ సంబంధం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అందుకే తన భార్యను చంపి ఉంటాడని భావిస్తున్నారు.

## షూటింగ్ కంప్లీట్ చేసుకున్న

# ది ఫ్యామిలీ మ్యాన్-3




ఓటీటీ ప్రియులకు పరిచయం అక్కర్లేని వెబ్ సిరీస్‌లలో 'ది ఫ్యామిలీ మ్యాన్' ఒకటి. మనోజ్ బాజ్‌పాయ్, ప్రియమణి లీడ్ రోల్‌లో నటించిన ఈ సిరీస్ రెండు భాగాలుగా వచ్చి అమెజాన్ ప్రైమ్‌లో రికార్డులు నమోదు చేసింది. స్పై, థ్రిల్లర్‌గా వచ్చిన ఈ సిరీస్‌ను దర్శకద్వయం రాజ్ డీకే తెరకెక్కించారు. ఈ వెబ్ సిరీస్ షూటింగ్ గత ఏడాది మేలో ప్రారంభమైన విషయం తెలిసిందే. తాజాగా ఈ సిరీస్ షూటింగ్ కంప్లీట్ చేసుకున్నట్లు రాజ్ డీకే ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ మ్యాన్ టీమ్‌తో దిగిన ఫొటోలను పంచుకున్నారు. ఈ ఫొటోలలో సమంత కూడా ఉండడం విశేషం. ఫస్ట్ సీజన్ టెర్రరిజం బ్యాక్‌డ్రాప్‌లో రాగా.. సెకండ్ సీజన్ శ్రీలంక రెబల్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చి హిట్ అందుకుంది. ఇక సెకండ్ సీజన్‌లో సమంత లీడ్ రోల్‌లో నటించడం విశేషం. అయితే 'ది ఫ్యామిలీ మ్యాన్ 2' ఎక్కడైతే పూర్తైందో అక్కడి నుంచే 'ది ఫ్యామిలీ మ్యాన్ 3' మొదలవుతుందని మేకర్స్ తెలిపారు. సీజన్ 3 ఎక్కువగా నార్త్ ఈస్ట్ ఇండియాలో బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్నట్లు ప్రకటించింది. శ్రీకాంత్ తివారీ (మనోజ్ బాజ్‌పాయ్) పిల్లలు పెద్దవాళ్లు అవుతారు. ఆయనకు వయసు పెరిగినా సవాళ్లు వెంటాడుతూనే ఉంటాయి. అయితే ఈ సవాళ్లను శ్రీకాంత్ ఎలా ఎదుర్కొన్నాడనేది తెలియాలంటే సీజన్ 3 వచ్చేవరకు ఆగాల్సిందే.



## కాలేజీలకు డుమ్మాకొట్టి ఆడిటోరియంలకు వెళ్లేదాన్ని

### : సాయిపల్లవి


తెలుగు, తమిళం, మలయాళ, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ ఉన్న నటీమణుల్లో ఒకరు సాయిపల్లవి. ఈ భామ తాను చదువుకున్న కోయంబత్తూరులోని ఎవిలా స్కూల్ వార్షికోత్సవాన్ని ముఖ్యఅతిథిగా హాజరైంది. ఈ సందర్భంగా తన చిన్ననాటి జ్ఞాపకాలను షేర్ చేసుకుంది. ఈవెంట్‌లో సాయిపల్లవి మాట్లాడుతూ.. నేనిక్కడికి రావడం చాలా ఆనందంగా ఉంది. కేవలం నా జ్ఞాపకాల వల్ల మాత్రమే కాదు.. నా స్కూల్ టైంలో ఎక్కువగా ఈ ఆడిటోరియంలోనే ఉండేదాన్ని. క్లాస్‌కు డుమ్మా కొట్టి.. ఇక్కడికొచ్చి డ్యాన్స్ చేసేదాన్ని. నేను చాలా ఇంటెలిజెంట్ స్టూడెంట్‌నని మీరనుకుంటున్నారని నాకు తెలుసు. నేను కేవలం అటెండెన్స్ ఇచ్చేసి.. ఇక్కడే రోజంతా ప్రాక్టీస్ చేసేదాన్ని. కానీ అప్పుడు నాకా విషయం తెలియదు.. నాకిప్పుడు తెలిసిందేంటంటే.. నిజానికి నేనేం చేస్తున్నానో టీచర్లకు బాగా తెలుసు. వాళ్లు అలా చేయడం వల్ల చాలా యంగ్ ఏజ్‌లోనే నాకు స్టేజ్ ఫియర్ పోయింది. నేనిక్కడి దాకా వచ్చేందుకు నాకు సపోర్ట్‌గా నిలిచారంటూ చెప్పుకొచ్చింది. సోషల్ మీడియాలో ఆందోళన కలిగించే విషయాలు చాలా ఉన్నాయి. నేను చిన్నప్పుడు ఉన్నదానికంటే ఇప్పుడు చాలా ఎక్కువ విషయాలు మన దృష్టి మరల్చుతున్నాయి. మీరు నిజంగా ఎవరో తెలుసుకోవడానికి మీతో మీరు సంభాషించుకోవాలని సూచించింది సాయిపల్లవి. ఇష్టంగా డ్యాన్స్ చేయడం, మెడిసిన్ చేయడం, మంచి మనిషిగా ఉండటం అంటే ఏమిటో తెలుసుకోవడం, క్రమశిక్షణ వల్ల నాకు లభించిన ప్రతిదాన్ని నేను పొందుతాను. పిల్లలతో నా పంచుకోవడం చాలా సంతోషంగా ఉంది. ఈ ఏడాది చివరలో మళ్లీ స్కూల్‌కు వస్తాను.. అని చెప్పింది సాయిపల్లవి.

## ప్రతిదాన్ని చివరిగా భావించే దశలో ఉన్నా

### : సమంత




తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న భామల్లో స్టార్ నటి సమంత ఒకరు. రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో వచ్చిన సిటాడెల్ వెబ్ ప్రాజెక్ట్‌తో బిజీగా మారిన ఈ బ్యూటీ.. విడుదల తర్వాత రిలాక్సేషన్ మూడ్‌లోకి వెళ్లిపోయింది. ఇప్పుడు మళ్లీ చాలా కాలం తర్వాత బిజీగా మారిపోయారు. వరుస ఈవెంట్స్‌లో పాల్గొంటూ అభిమానులను అలరిస్తున్నారు. అయితే, జీవితంలో ప్రతి దాన్ని చివరిదిగా భావించే దశలో తాను ఉన్నానని సామ్ తాజాగా తెలిపారు. ఈ మేరకు ఓ ఆంగ్ల మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా సామ్ మాట్లాడుతూ.. సాధారణంగా ఉండే సినిమాలను ఎన్నో అంగీకరించొచ్చున్నారు. తాను మాత్రం కచ్చితంగా ప్రేక్షకులపై ప్రభావాన్ని చూపే వాటినే ఎంపిక చేసుకుంటున్నట్లు తెలిపారు. వంద శాతం నమ్మితేనే ఆ పాత్రలను చేస్తానని, లేకపోతే చేయలేనని తెలిపారు. సవాలుగా అనిపించే పాత్రలనే ఎంపిక చేసుకుంటున్నట్లు వెల్లడించారు. రాజ్ అండ్ డీకే ఎక్కువగా సవాలుగా అనిపించే పాత్రలనే రూపొందిస్తున్నారని.. వారితో వర్క్ చేయడం తనకు ఎంతో సంతృప్తిగా ఉంటుందని సామ్ చెప్పుకొచ్చారు. గొప్ప సినిమాలో నటించాననే ఫీల్ రాకపోతే వర్క్ చేయలేనని సామ్ వివరించారు. విజయ్ దేవరకొండతో చివరగా ఖుషి సినిమాలో నటించింది సమంత. ఈ సినిమా తర్వాత తెలుగులో మళ్లీ కొత్త ప్రాజెక్టు ప్రకటించలేదు. ప్రస్తుతం తన కొత్త వెబ్ సిరీస్ %=ఘనె దీత్తుప్త్రఘెఅం% వెబ్ సిరీస్ షూట్‌లో జాయిన్ అయింది.



## ఏదీ రాసు కుంటారో రాసుకోండి

### : సారా అలీఖాన్

బాలీవుడ్ నటి, సైఫ్ అలీ ఖాన్ కూతురు సారా అలీ ఖాన్ ఎప్పుడు హాట్ టాపిక్ గా నిలుస్తుంటుంది. ఆమె నటన పరంగా పర్వాలేదు. సోషల్ లైఫ్ లో మాత్రం అల్వేస్ ట్రెండింగ్. ఆమె జెన్ జీ నటి. ఆమె బిహేవియర్ కూడా అలాగే ఉంటుంది. పార్టీస్, ఫ్రెండ్స్, ట్రిప్స్, యాక్సెంట్ అని డిఫరెంటే. అయితే ఆమె ట్రిప్స్ కు రెగ్యులర్ వెళ్లే విషయం అందరికి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆమె డేటింగ్ లైఫ్ పై అనేక వార్తలు ప్రచారం అవుతుంటాయి. మరి తాజాగా ఓ ఆసక్తికర ఘటన జరిగింది. అదేంటంటే..సారా అలీ ఖాన్ ఎంత పెద్ద మహాశివుడి భక్తురాలో ఆమె ఫాలోయర్స్ కి బాగా తెలుసు. ఆమె తరుచుగా కేదార్నాథ్ ఆలయాన్ని సందర్శించే విషయం తెలిసిందే. ఇటీవలే ఏపీలోని శ్రీశైల మల్లిఖార్జున స్వామిని కూడా దర్శించుకున్నారు. ఇదంతా పక్కనా పెడితే.. ఆమె యాక్టర్ అరుణ్ బజ్వా ప్రతాప్ తో కేదార్నాథ్ వెళ్లిన ఫోటోలు ఇంటర్నెట్ లో సంచలనం సృష్టించాయి. వీళ్లిద్దరు స్నేహితులు మాత్రమే కాదు డేటింగ్ లో ఉన్నారని గుసగుసలు వినిపించాయి. ఇది ఇలా ఉండగానే రాజస్థాన్ లో వీరిద్దరూ ఒకే ప్రదేశంలోని ఫోటోలని వేరువేరుగా షేర్ చేశారు. దీంతో ఈ వార్తలకు మరింత ఊపు వచ్చింది. ఈ నేపథ్యంలోనే అర్జున్ బజ్వా మరింతా ఆసక్తికర వ్యాఖ్యలు చేయడం వైరల్ గా మారింది. ఆయన ఏమన్నారంటే. రీసెంట్ గా బజ్వా, సారాల రిలేషన్షిప్ గురించి అనేక వార్తలు ప్రచారం అవుతున్నాయి. దీనిపై బజ్వా స్పందిస్తూ.."ఎవరు ఏది రాయాలి అనుకుంటే అది రాస్తారు. అది వారి డ్యూటీ. ఎవరు చేయాల్సిన పనిపై వారు దృష్టి సారించడం మంచిదే. నేను కూడా నేను చేయాల్సిన పనిపై దృష్టి సారిస్తున్న" అన్నారు. దీంతో కొందరు ఆ జంటకు ప్రైవసీ ఇవ్వాలని అభిప్రాయాలూ వ్యక్తం చేస్తుంటే. మరికొందరు ఆయన వార్తలను ఖండించలేదు కాబట్టి.. వాళ్లిదరు డేటింగ్ లో ఉన్నా వార్తలు నిజమే అంటూ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.




## దోమకొండ గడికోట ఆలయంలో ప్రియాంక చోప్రా ప్రత్యేక పూజలు


మొన్న చిలుకూరు బాలాజీ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన నటి ప్రియాంక చోప్రా... ఈరోజు కామారెడ్డి జిల్లాలోని దోమకొండ గడికోట సుప్రసిద్ధ మహాదేవుని ఆలయానికి వెళ్లారు. హైదరాబాద్ నుంచి ఇవాళ ఉదయం కారులో దోమకొండకు చేరుకున్నారు. గడికోటకి వచ్చిన బాలీవుడ్ నటికి ట్రస్ట్ సభ్యులు, ఆలయ నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. ఆలయంలో కొలువుదీరిన సోమసూత్ర శివలింగానికి ప్రత్యేక పూజలతో పాటు అభిషేకాలు నిర్వహించారామె. ఇందుకు సంబంధించిన వీడియోను ప్రియాంక తన ఇన్‌స్టా స్టోరీస్‌లో అభిమానులతో పంచుకున్నారు. ఇప్పుడీ వీడియో వైరల్ అవుతోంది. ఇదిలాఉంటే.. అమెరికన్ పాప్ సింగర్ నిక్ జోనాస్‌ను పెళ్లి చేసుకున్న తర్వాత ఈ బాలీవుడ్ ముద్దుగుమ్మ హాలీవుడ్‌లోనే మకాం వేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇటీవల ఆమె టొరంటో నుంచి హైదరాబాద్‌లో దిగారు. దీనికి కారణం సూపర్ స్టార్ మహేశ్ బాబు, దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి కాంబోలో తెరకెక్కున్న ఎస్ఎస్ఎంబీ 29 ప్రాజెక్టులో ఆమె భాగం కానున్నారట. ఈ మూవీలో హీరోయిన్‌గా ప్రియాంకను తీసుకున్నారని బీటౌన్ సర్కిల్ టాక్. కాగా, దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది.

## కాంచన 4లో ఆ ఇద్దరు హీరోయిన్లకు ఛాన్స్



హార్రర్ కామెడీ జోనర్ సినిమాలకు దక్షిణాదితోపాటు ఉత్తరాది ప్రేక్షకుల్లో మంచి క్రేజ్ ఉంటుందని తెలిసిందే. ఇదే జోనర్‌లో సూపర్ క్రేజ్ సంపాదించుకున్న ఫ్రాంఛైజీ కాంచన. టాలెంటెడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ రాఘవా లారెన్స్ కాంపౌండ్ నుంచి ఈ ఫ్రాంఛైజీలో ఇప్పటికే మూడు పార్టులు రాగా.. ఇప్పుడిక కాంచన 4 టైం కూడా వచ్చేసింది. ఈ చిత్రంలో పూజాహెగ్డే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని ఇప్పటికే వార్తలు కూడా వచ్చాయని తెలిసిందే. అంతేకాదు బీటౌన్ డ్యాన్సింగ్ క్వీన్ నోరా ఫతేహి కూడా ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తుందని మరో అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ విషయాన్ని నిర్మాత మనీశ్ షా ప్రకటించాడు. ఈ చిత్రాన్ని గోల్డ్ మైన్ ఫిలిమ్స్ తెరకెక్కించనుంది. ఈ సినిమాకు సంబంధించిన నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణులను ఫైనల్ చేయాల్సి ఉందని ఇప్పటికే ఓ చిట్‌చాట్‌లో చెప్పాడు మనీశ్ షా. కాంచన 4 జనవరి లేదా ఫిబ్రవరి 2025లో సెట్స్‌పైకి వెళ్లనుందని.. హిందీ, తమిళం, తెలుగు, మలయాళ భాషల్లో తెరకెక్కించబోతున్నామని చెప్పారు. ఈ మూవీ రూ.100 కోట్ల భారీ బడ్జెట్‌తో రాబోతుందని ఇన్‌సైడ్ టాక్. కాంచన 4 గురువారం ప్రారంభమైంది. థియేటర్లలో విడుదలైన ఎనిమిది వారాల తర్వాత డిజిటల్ విడుదల అవుతుందని మనీష్ షా స్పష్టం చేశారు. హిందీ వెర్షన్ కూడా జాతీయ స్థాయిలో విడుదలవుతుందన్నారు

## దిల్ రాజు ఇంట్లో కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్న ఐటీ అధికారులు



సినీ పరిశ్రమకు సంబంధించి ప్రస్తుతం జరుగుతున్న అతి పెద్ద చర్చ ఏమిటంటే... ఫేక్ కలెక్షన్స్! మా సినిమాకు వందల కోట్లు వచ్చాయంటూ మేకర్స్ సోషల్ మీడియాలో ప్రకటిస్తున్నారు. ఈ కలెక్షన్స్ నిజమేనా అనేదానిపై స్పష్టత ఉండడంలేదు. ఈ క్రమంలో ఐటీ అధికారులు టాలీవుడ్ ప్రముఖులపై పడ్డారు. కలెక్షన్లు ఎంత వచ్చాయి? దానికి తగ్గట్టుగా లెక్కలు చూపించారా? అనే కోణంలో రెయిడ్స్ చేస్తున్నారు.గేమ్ ఛేంజర్, సంక్రాంతికి వస్తున్నాం సినిమాల నిర్మాత దిల్ రాజు నివాసం, కార్యాలయంలో వారు సోదాలు జరిపారు. నాలుగు రోజుల ఐటీ సోదాల్లో దిల్ రాజుకు సంబంధించిన పలు కీలక అంశాలను ఐటీ అధికారులు గుర్తించినట్టు సమాచారం. ఆయన ఇంట్లో కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఐటీ టీమ్ ప్రస్తుతం లీగల్ ఫార్మాలిటీస్ పూర్తి చేస్తున్నట్టు సమాచారం. దిల్ రాజు కూతురు హన్సితా రెడ్డి ఇంట్లో కూడా డాక్యుమెంట్లను అధికారులు వెరిఫై చేస్తున్నారు. అటు, పుష్ప-2 సినిమాకు సంబంధించి రూ. 1,800 కోట్లకు పైగా ఆదాయం వచ్చినట్టు మేకర్స్ ప్రకటించారు. కానీ దానికి తగినట్టుగా పన్నుల చెల్లింపులు జరిగనట్టు ఐటీ అధికారులు గుర్తించారు. నాలుగు రోజులుగా 18 ప్రదేశాల్లో ఐటీ అధికారులు 55 బృందాలుగా ఏర్పడి సోదాలు నిర్వహించారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613